స్వతంత్ర దినోత్సవ సంచిక

REGD NO. A. 18 ఏడ్రివతి 0-20 న. పై. 15-8-63 గురువారం


# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 35 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 33

## ముఖ్యమంత్రి సంజీవరెడ్డికి స్థానచలనం లేదా?

హైదరాబాదులేఖ 12 పేజీలో



ప్రధానిగా పదహారేండ్లు స్వతంత్ర భారత దేశానికి
నేతృత్వం వహించిన శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ

# పెండలకడనే మేల్కొన్నారు శ్రీ నెహ్రూ!

# కాంగ్రెస్ రోగికి కామరాజు ఆయుర్వేద చికిత్స!

## చరిత్రాత్మకమైన ఢిల్లీ ఏ. ఐ. సి. సి. నిర్ణయం

బుద్ధి, గుణం మనిషికైనా, సంస్థకైనా అవసరం. బుద్ధివిశేషం, మహాప్రతిభగల రాజాజీని గోల్పోయిన కాంగ్రెస్ మహాసంస్థ గుణరాశిని గల్గిన కామరాజాజీకి సమస్కరించింది. స్వతంత్రపార్టీ వారపత్రికయైన 'స్వరాజ్య'లో నెహ్రూ రోగిష్టైన కాంగ్రెస్ నాడీనిదానం చేయవలసిందని ఆయుర్వేదవైద్యుడైన కామరాజనాడారును కోరుతున్నట్లు వ్యంగ్యచిత్రం వేశారు. చిత్రకారులు ఊహించగల్గినదానికి అతీతంగా చిత్రంలోని అభిప్రాయం నిజమవుతున్నది.


వారం...వారం...
దేశద్రిమ్మరి

అంటే? నెమ్మదిగా ఒక్కొక్క విషయాన్ని పరిశీలింతాం. మొదటిది రాజాజీ విషయం. మహా అనుభవశాలి, చతురుడు, పితామహ శ్రేణికిచెందిన ఈ వయోవృద్ధ, జ్ఞానవృద్ధుడు అనుగుణమైన నైరాశ్యాంతకం నమయానికి ఇవ్వలేక, ఏమీలోకక ఏదోఒకటి వలికే ముదునలిని ఎల్పగొట్ట, ఆయనచేత ఒక గట్టి అఖిలభారత పక్షాన్ని నిర్మింపజేసి దాని సవాలును ఎదుర్కోవడం ఒక సమస్యగా పరిణమించడంలో తప్పంతా కాంగ్రెస్ నాయకులదని మనం అనలేమనుకోండి. కాని, సద్గుణపుంజమైన కామరాజును కాంగ్రెస్‌సంస్థ కాపాడుకున్నది. తనకిచ్చిన బాధ్యతను అమోఘంగా నిర్వహించి కాంగ్రెస్ ప్రతిష్ఠను వేయి రెట్లు ఇనుమడింపజేసి, తన అపరంలోని ఒక విద్రోహశక్తిని జేబులోవేసుకుని, రాజాజీ నడిపే ప్రతిపక్షంతో చేతులుగల్పిన రెండవ విద్రోహశక్తిని అణచివేసి, తమిళనాడులో కాంగ్రెస్ రాజ్యం చెక్కు చెదరకుండాచేశారు. అందువలన బాధ్యం తగిలిన అఖిలభారత కాంగ్రెస్ మహాసంస్థకు రోగనిదానం చేయడానికి అన్నివిధాలా కామరాజనాడార్ తగివున్నారు. ఈ చికిత్సకుడు ఆయుర్వేదవైద్యుడు కావడం మరీమంచిది. అల్లోపతి ఋజువు నయం చేస్తుంది. ఆయుర్వేదం, సార్థక నామధేయంగా, జబ్బుకు మూలకారణాన్ని వెతికి దానిని పోగొట్టి చికిత్సపొందిన వ్యక్తియొక్క ఆయుస్సును పెంచుతుంది. కాంగ్రెస్ సంస్థకు దీర్ఘాయువునిచ్చే ఆయుర్వేదవైద్యుడే కావలసియున్నది. అందువలన చిత్రంలోని వ్యంగ్యం హాస్యాస్పదం.

కాంగ్రెస్ బాగుపడితే నేనానందిస్తాను, నా యీ రాజకీయపార్టీయైన స్వతంత్రపక్షాన్ని ఒక్కనిమిషం ఆలోచించకుండా విడిచివేస్తాను—అని పలుమారు పల్కిన రాజాజీ ఇప్పుడు కాంగ్రెస్ బాగుపడటానికే అదంతా 'స్టంట్' (వగటివేషం) అంటున్నారు. పార్టీ కట్టుదిట్టంగావుంటే ప్రభుత్వం క్రమంగా నడుస్తుందని ప్రజలను నమ్మించటానికే కాంగ్రెస్ సంస్థవైఖరిని ఆయన నియంతృత్వవాదంగా చిత్రిస్తున్నారు. పార్టీ – ప్రభుత్వం రెండూ ఏకం అనేది సర్వాధికారస్వాముల తత్వంగదా అని ఆయన వ్యాఖ్యానిస్తారు. కాలికి పడితే మెడకు వేస్తారు, మెడకుపడితే కాలికి వేస్తారు. కాంగ్రెస్‌రాజ్యం కనీసం ఒక్క రాష్ట్రంలోనైనా సాధ్యంకాకపోయి, దాని స్థానే మరొకపక్షం (అందులో తనపక్షం) అధికారానికి రాగల్గితేతప్ప ఆయనఆత్మ ఇంతలో శాంతించదు. ఇక ఈ దేశరక్షణ, దేశపాలన తమవలనకాలేదని కేంద్రమే గనక అంటే, ఆయన ఎగిరి గంతేస్తారు. అది మనకు తెలుసును. కాని ఆయన ఆనందలబ్ధికై కాంగ్రెస్‌సంస్థ సంహారం అవుతుందా? అయ్యేటట్లులేదు: కాపున ఈ వ్యక్తుకు ఆశాభంగం తప్పదు.

ఐతే, మరి, కామరాజువైద్యుని చికిత్స అంగీకరించిన రోగి సరిగా పాటిస్తాడా? వేసింది, పథ్యం జాగ్రత్తగా చేస్తాడా? కొందరనకులో కామరాజ్ మందు కామరాజే పుచ్చుకోవలసివస్తుంది. ఇతరులు తేప్పరూ ఆ చేదుమందును లోనికిపోనివ్వడానికి సిద్ధంగా లేనట్లుంటెను. కాని, పరిస్థితి వేగంగా మారింది. కామరాజేగాక అనేకమంది మంత్రిత్వాలను వదలి పార్టీసేవ చేయడానికి సిద్ధపడుతున్నారు. కేంద్రంలో సామ్యశ్రీ(శాస్త్రి), పాటిల్ కాయ్, జగజీవనరామ్ ప్రభృతులు వెలువలికి రావడానికి సిద్ధపడ్డారు. ప్రధానమంత్రి తానూసిద్ధమేనని ప్రకటించెనుగాని, ఆయన ప్రస్తుతానికి కదల్చడానికి మిగిలినవా

—8 వ పేజీలో



రైఫిల్ షూటింగులో శిక్షణపొందుతున్న ఎన్. సి. సి. క్యాడెట్లు

# బర్మాలో తిరుగా కల్లోలం

బర్మాలో మళ్ళీ అంతర్యుద్ధం, భ్రాతృహత్యకు సమానమైనది సంభవమా? అక్కడి మిలిటరీ ముఖ్యుని పరిపాలనకు అటంకం కలిగిస్తున్నందుకని ప్రభుత్వేతర పక్షాల నాయకులను, యువనాయకులను ఆకస్మికంగా పట్టి బంధించినారు. బ్రహ్మదేశపు రాజకీయాలలో కల్లోలం, వగసాధింపు అధికంగా వున్నవి.

అంగ్‌సాన్‌వంటి రాజకీయ వేత్తలు లోకంలో అరుదు. అటువంటివాని మంత్రిమండలిసంతటినీ హంతకులు ఒక్కవర్యాయమే వట్టపగలు చంపేశారు. ఎవరి ప్రోద్బలంవల్ల ఆ హత్యజరిగిందీ సరిగా ఇంతవరకు లోకానికి తెలియదు. మనయువ్రకాశ్ లేక సుభాష్‌బోసుకు పోల్చదగినవారు అంగ్‌సాన్. ఇటీవల, సింహళప్రధాని తిరిగి అంతటి దారుణమైన హత్యకు పాల్పడినారు. చిన్న దేశాలలో కష్టకాలు కవ. తగాదావస్తే పగసాధించే ముఖ్యంకాని మరేమీరాదు.

అంగ్‌సాన్ తర్వాత బర్మాను పాలించినవారిలో యూనూ మహాసమర్థుడు. కక్షలవలన చెడిపోయిన దేశం తనకూ లొంగిరాలేదు. కనుక మిలిటరీ నియంతకు దేశాన్ని అప్పగించి వెళ్ళవలసివచ్చింది. ఆ నియంతృత్వం కొన్నాళ్ళునడిచి, ఎన్నికలుజరిగి, ఒకసివిల్ రాజ్యం తిరిగివచ్చినట్లు గుర్తు. పరిస్థితి మళ్ళీ విషమించేసరికి మిలిటరీ నియంత నెవిన్ మళ్ళీవచ్చాడు. వచ్చినా, అతణ్ణి సరిగా నడవనీయటం లేదనే అరోపణపై అనేకమంది కక్షల నాయకులను బంధించారు.

లోకవృత్తం
లోకసంచారి

యూనూ ఈ సరికే బందిఖానాలో వున్నారు. ఆయనకోసిన అపరాధం పార్లమెంటరీ డెమోక్రసీ కావాలనడమేగదా, ఇక విడిపించండాయనను— అని రంగూనుకు పదిమైళ్ళ దూరాన జరిగిన తన పార్టీ సభలో యూ విన్ ప్రసంగించెను. అందుకై అతణ్ణి బంధించారిప్పుడు.

యూనూ ముఖ్యస్నేహితుడు యూ లాయాజా 'నేషన్' పత్రికలో నెవిన్ రాజ్యాన్ని విమర్శిస్తూ, అనేక సంపాదకీయాలు వ్రాశాడు. ఆయనను పట్టారు. యూ బా స్వే ఒక పెద్ద జాతీయ పక్షానికి అధ్యక్షుడు. ఆ పక్షంలోనే యూనూ పెద్దగా వుండేవాడు. తర్వాత అది రెండు పాయలై తలా ఒక దిక్కు పోయింది. (బర్మాలో అన్నిపక్షాలు రెండు – రెండు కావడం సహజం. అక్కడి కమ్యూనిస్టు పార్టీలోకూడా తెల్లజండా పార్టీ ఒకటి, ఎర్రజండాపార్టీ ఒకటివున్నవి.) ఆతర్వాత యూ బా స్వే పోషకత్వపుపార్టీ నెవిన్ దానిని సమర్థించాడు. ఎన్నియుతేనేమి వీరిద్దరిపోరాటం వలన బంగాళంలో చిత్తరంజనుని అనంతరం నేతాజీ, ఠాగూరల కలహంలో ఆరంభమైన గడబిడ ఆఖరుకు ఆ రాష్ట్రం నిర్మాల్యమైపోయినస్థితికి వచ్చినట్లు బర్మా రాజకీయాలు అధోగతిపాలైనవి.

నెవిన్ అవతరణ తర్వాత ఈ రాజకీయ వేత్తలకు తమ కార్యకలాపాల వరకాశం బోధపడింది. అంతట ఈమిలిటరీ రాజ్యాన్ని తీవ్రంగా విమర్శించి, తిరిగి పార్లమెంటరీ డెమోక్రసీ కావాలన్నారు. పర్యాత కిబరాండ లబ్బైపుంతే రాజ్యం కాస్త కదిస్తే అమాంతం క్రిందపడిపోతుందని యూబాస్వే అన్నారు. అతణ్ణి వెంటనే అరెస్టుచేశారు.

ఈ పెద్దనాయకులనుగాక, మరి పదిమందిని పలుకుబడిగల రాజకీయ వేత్తలను పట్టివేయుట మైనది. తిరుగుబాటుదారులతో సంప్రదింపులు జరిపి, పరిస్థితిని శాంతింపజేసే సమయంలో, ఈ నాయకులంతా

—11 వ పేజీలో

On the Eve of Independence Day
Wear an Uncrushable Velvet



Rayavarapu Sankaraiah & Sons,
CLOTH MERCHANTS
Trunk Road, (Tel: 138) Nellore.

# వీరభూమియైన రాజస్థానము
## మేవాడ్, మార్‌వార్ రాజవంశములు

శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య గారు రాజస్థాన్ పర్యటన పూర్తి చేసుకొని గతవారమే స్వస్థానం చేరుకున్నారు. రాజస్థాన్ ప్రత్యేక, దానిస్థానపతులు, పూర్వప్రాభవము, నేటిస్థితిగతులను శ్రీ రాఘవయ్య గారు వ్యాసరూపంలో వరుసగా వివరిస్తారు. రాజస్థాన్ చారిత్రిక ప్రాముఖ్యాన్ని వివరించే వారి మొదటి వ్యాసం ఈ వారం ఇస్తున్నాము. సం. జ. రై.

★

హస్తినాపురాన్ని పరిపాలించిన సూర్య వంశపురాజా, చక్రవర్తి పృథివిరాజా వివాహమహోత్సవానంతరం, దాదాపు వేయి సంవత్సరాలక్రిందట, ఆ వంశాంకురమగు బప్పారావాల్ అనేవీరుడు ఇప్పటి రాజస్థానానికి పునాదిరాళ్లను వేసియుండకుంటే భారత భూమిలో రాజులుగాని, వారి రాజ్యాలుగాని వుండేవికావు. అరణ్యాలను, ఎడారులను, ఎత్తైన పర్వతశ్రేణులను, నారసింహములతోపాటు అష్టఅప్పయిదుగ కలిసి సంచరించుచుండిన సింహములను, శరభులను, కాటకాలకు అలవాలమైన ఈ విపినభూములను బప్పారావాల్ యెందుకు వలనవచ్చాడో ఇన్ని సంవత్సరాల అనంతరం చెప్పలేముగాని, నిజము నోచుకోని అగర్భదరిద్రమైన ప్రజానుల యొక్కటికిగాని తరుము కొనివస్తారా? అప్పుడే ముఖ్యకారణంగా వుండవచ్చు.

పృథ్వీరాజా ఢిల్లీనిపాలించిన కడపటి పాండవ వంశస్థుడు. భారత యుద్ధానంతరం వొయ్యమొగాంతమువరకు పాటలీపుత్రము (నేటి బీహారురాష్ట్ర రాజధాని పాట్నా) వంటి నగరాలు హస్తినాపురానికి



శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య

చెందిన కీర్తిచంద్రికలను దోచుకొనిపోవు చుండినవి. దేశానికంతటికి తలమానికముగనుండిన ఢిల్లీపురరాజ్యాని ఢిల్లీ భారతావనికి రాజధానిగానుండెను. అట్టి కడపటి హిందూచక్రవర్తి పృథ్వీరాజా.

పృథ్వీరాజా సమకాలికుడు జయచంద్రుడు. అతని అనుంగుకుమార్తె, అతి రూపవతి సంయుక్త. పృథ్వీరాజును ప్రేమించిన సంయుక్తకు చక్రవర్తిపదవికి పృథ్వీరాజుతో పోటీపడుచుండిన జయచంద్రుని సమ్మతి లభించలేదు. అప్పటికే మనదేశములో పాదుకొనియుండిన అనాది ఆచారము ప్రకారం స్వయంవర మహోత్సవం జరుగవలసియుండెను. కనూజ్‌ని పాలించుచుండిన జయచంద్రుడు రాజులనందరిని ఆహ్వానించవలసివచ్చెను. చక్రవర్తినిమాత్రము పిలువలేదు. అంతటితోనూరుకోక, పృథ్వీరాజా ప్రతిమను చేయించి స్వయంవర మందిరానికి ముఖ ద్వారము ముంగిట అవమానకరముగా నిలువబెట్టించెను. మహోత్సవము ప్రారంభమయ్యెను. కుమారి సంయుక్త పూలదండను చేతబట్టుకొని, చెలికత్తె రాజులను వర్ణించుచుండగా, పేరుపడ్డ రాజులను చూచిచూడనట్లు దాటుకొనిపోవుచు చూపరులకు దిగ్భ్రమను కలిగించుచుండెను. కట్టకడకు సంయుక్త ముఖద్వారాన్ని సమీపించింది. శిలారూపంలోవున్న పృథ్వీరాజామెడలో పూలదండనువేసింది. వేచి వేయికనులతో సైనికసహాయంతో మారువేషంలో కాచుకొనియుండిన పృథ్వీచక్రవర్తి ఆమెను గ్రహించి యెక్కించుకొని ఢిల్లీకి ప్రయాణాన్ని సాగించెను. జయచంద్రుని సైనికులను చక్రవర్తి సైనికులు అడ్డగించుచు రక్షణను ఒసంగుచుండిరి.

—కొరవ 10-వ పేజీలో



# కోళ్ళను పెంచండి!
## ఆహార సంపదను పెంపొందించండి

గ్రుడ్డు ముందా, కోడిముందా అన్నది వేదాంతంలో అంతంలేని ప్రశ్న. కడుపు నిండా తిండి కొరికతీరగదా వేదాంతం చర్చించేది! అందుకని ముందర ఆహార విషయం ఆలోచించాలి. మనదేశంలో రెండురకాల ఆహారాలకు అలవాటుపడిన వాళ్లు వున్నారు. శాకాహారులు కూరగాయలు ధాన్యాలు వాడుతారు. మాంసాహారులు, మాంసము, చేప, గ్రుడ్లు వగైరా వాడుతారు.

కోడి గ్రుడ్డు చాలా పుష్టికరమయిన ఆహారమని అందరికీ తెలుసు. కనుక గ్రుడ్లను ఆహారంగా స్వీకరించేవారంతా కోళ్ళని పెంచితే వాళ్ళ అవసరాలు తీరుతాయి. ఎవరి పెరటిలో వారు తమకవసరమయిన కూరగాయలను పండించుకొనడానికి ప్రయత్నించినట్లే, కోడిగ్రుడ్లు వాడే వాళ్ళంతా తమదొడ్లో కోళ్ళని పెంచవచ్చు.

కోళ్ళని పెంచడానికి ఎక్కువచోటు అక్కరలేదు; ఏమంతఖర్చూకాదు. ఇంట్లోని ఇల్లాలుగాని, పిల్లలుగాని ఎవళ్ళయినా సరే కోళ్ళ ఆలనాపాలనా సులభంగా చూడుకోవచ్చు. అసలు ఆహారంమాట అటుంచి కోళ్ళపెంపకం ఎంత సరదాగా వుంటుందని! కొంచెం శ్రద్ధవహిస్తే, జాతి కోళ్ళనుపెంచి "వేన్నీళ్ళకు చన్నీళ్ళుగా" నాలుగు డబ్బులుకూడా చేసుకోవచ్చు.

### ఎన్ని? ఎలాటివి?

ఎలాగయితేనేం కోళ్ళని పెంచాలన్న నిర్ణయానికి వచ్చినతర్వాత—ఎన్నికోళ్ళతో ఎలాటికోళ్ళతో ప్రారంభించాలి అన్న ప్రశ్నలు వస్తాయి. వీటన్నిటికీ సమాధానాలు చెప్పటమే ఈ వ్యాసంయొక్క పుద్దేశం.

—కొరవ 10 వ పేజీలో


# సస్యభూమి - సమరభూమి

సస్యభూమిలో శాంతరసలాస్యం. సమరభూమిలో భీభత్స తాండవం. ఇంత వ్యత్యాస్తం మరి ఏ రెంటిలోనూ కనబడదు. సస్యభూమికి, సమరభూమికి సంబంధం ఏమిటి అని మీరు అనవచ్చు. వాటికి చాలా సంబంధం ఉంది—కాదు సాన్నిధ్యమే ఉంది ఈనాడు. సమరభూమిలోని సైనికుని సింహనాదం సస్యభూమిలోని కర్షకునికి వినబడుతోంది. సస్యభూమిలోని కర్షకుని సాధువాదం సమరభూమిలోని సైనికునికి వినబడుతోంది. ఒకరికొకరు ఓజస్సును అందించుకుంటున్నారు.

ఆత్యయిక పరిస్థితి కారణంగా, వ్యవసాయికోత్పత్తికి మరింత ప్రాధాన్యం వచ్చింది. వర్తమాన (1963–64) సంవత్సరానికి మన రాష్ట్రంలో కృషి. కార్యక్రమాలకుగాను వ్యయం నూటికి యాభయి వంతులు హెచ్చింపబడింది. ముఖ్యమైన పంటలన్నింటికి పాకేజీ పథకం అమలు జరపడానికి నిశ్చయింపబడింది.

ప్రణాళికా బద్ధమైన ప్రగతి
రక్షణ సన్నాహంలో అంతర్భాగం.

—స. పౌ. సం. శా. ఆంధ్రప్రదేశ్.

